# ప్రభాకర్‌రెడ్డితోనే దుబ్బాక అభివృద్ధి

దుబ్బాక, నవంబర్ 8: బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని బీఆర్ఎస్ దుబ్బాక మండల ఎన్నికల పరిశీలకుడు ఎల్లు రవీందర్‌రెడ్డి, దుబ్బాక ఎంపీపీ కొత్త పుష్పలతాకిషన్‌రెడ్డి, జడ్పీటీసీ కడతల రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ అక్బర్‌పేట-భూంపల్లి మండల అధ్యక్షుడు జీడిపల్లి రవి అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా బుధవారం దుబ్బాక మండలంలోని తిమ్మాపూర్, హబ్షీపూర్ గ్రామాల్లో, అక్బర్‌పేట-భూంపల్లి మండలం పోతారెడ్డిపేట, నగరం, తాళ్లపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. మ్యానిఫెస్టోపై అవగాహన కల్పిస్తూ కారు గుర్తుకు ఓటేసి ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తెలంగాణలో హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్, దుబ్బాక ఎమ్మెల్యేగా కొత్త ప్రభాకర్‌రెడ్డి విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో గ్రామాలకు వచ్చే ఝూఠా పార్టీల మాటలను నమ్మి మోసపోవద్దన్నారు. దుబ్బాక ఉప ఎన్నికలో మాయమాటలతో మోసిగించిన బీజేపీ రఘునందన్‌కు ఈ ఎన్నికల్లో డిపాజిట్ దక్కదన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమానికి పాటుపడుతున్న కేసీఆర్ సర్కారుకు, దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికే తమ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తూ బుధవారం దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామ శాలివాహన(కుమ్మరి) కులస్తులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అస్క రవి, తిమ్మాపూర్ ఎంపీటీసీ మాధవి, సర్పంచ్‌లు శ్రీనివాస్, సద్ది, రాజిరెడ్డి, పరశురాములు, బీఆర్ఎస్ నాయకులు అబ్బుల రాజలింగంగౌడ్, పండారి లక్ష్మణరావు, మహేశ్‌రెడ్డి, రజినీకాంత్‌రెడ్డి, రాజిరెడ్డి, నారాగౌడ్, తిరుపతిరెడ్డి, కొంగరి రాజయ్య, సంజీవ్‌రెడ్డి పాల్గొన్నారు.


తిమ్మాపూర్‌లో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**బీఆర్ఎస్‌లో చేరికలు**

పద్మనాభంపల్లిలో ఎల్లు రవీందర్‌రెడ్డి, జడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, తిమ్మాపూర్ ఎంపీటీసీ మాధవి సమక్షంలో పలువురు బీజేపీ నాయకులు, యువజన సంఘాల వారు బీఆర్ఎస్‌లో చేరారు. హబ్షీపూర్‌లో సుమారు 20 మంది యువజన సంఘాల సభ్యులు కారెక్కారు. కార్యక్రమంలో దుబ్బాక ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పండారి లక్ష్మణ్‌రావు, బీఆర్ఎస్ నాయకులు మహేశ్‌రెడ్డి, శాలివాహన సంఘం జిల్లా అధ్యక్షుడు దరిపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వెంకన్న దీవెనలు

- కోనాయిపల్లి సన్నిధిలో మెదక్ ఎంపీ సతీమణి మంజులత
- వేంకటేశ్వరస్వామి వద్ద నామినేషన్ పత్రాలు ఉంచి పూజలు
- తన భర్త త్వరగా కోలుకోవాలని మొక్కులు
- నేడు నామినేషన్ వేయనున్న దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాక, నవంబర్ 8: బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ఘన విజయం సాధించాలని ఆయన సతీమణి కొత్త మంజులత బుధవారం నంగునూరు మండలం కోనాయిపల్లిలోని వేంకటేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుండగుడి కత్తి దాడిలో గాయపడి హైదరాబాద్‌లోని యశోద దవాఖానలో చికిత్స పొందుతున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి సంపూర్ణ ఆరోగ్యవంతుడిగా తిరిగిరావాలని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం సెంటిమెంట్ కావడంతో ఎంపీ ప్రభాకర్‌రెడ్డి నామినేషన్ పత్రాలను స్వామి వారి సన్నిధిలో పెట్టి పూజలు నిర్వహించారు. గురువారం ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి నామినేషన్ వేయనున్నారు. ఈ కార్యక్రమానికి మంత్రి హరీశ్‌రావు హాజరవుతున్నారని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. గురువారం ఉదయం యశోద దవాఖాన నుంచి అంబులెన్సులో నేరుగా దుబ్బాక ఆర్వో కార్యాలయానికి చేరుకుంటారు. ఉదయం 11.30 గంటలకు మంత్రి హరీశ్‌రావుతో కలిసి నామినేషన్ పత్రాలను ఆర్వోకు అందజేస్తారు. నామినేషన్‌కు బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనాలని దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నే నవితాభూంరెడ్డి, ఎంపీపీ పుష్పలతాకిషన్‌రెడ్డి, జడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండెల్లి ఎల్లారెడ్డి కోరారు.

### కాంగ్రెస్, బీజేపీలను నమ్మొద్దు

దుబ్బాక టౌన్, నవంబర్ 8: దుబ్బాక నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్, బీజేపీ నాయకుల ఝూఠా మాటలు నమ్మి మోసపోవద్దని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అధికం సుగుణాబాలకిషన్‌గౌడ్, కౌన్సిలర్లు ఇల్లందుల శ్రీనివాస్, ఆస యాదగిరి అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని దుంపలపల్లి వార్డుల్లో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కౌన్సిలర్లు, దేవుని లలిత, లొంక రాజవ్వ, నాయకులు వంశీ, బోయ యాదగిరి, తునికి సురేశ్, తుమ్మ శంకర్, లక్ష్మీనారాయణ, ఆకుల దేవేందర్, శ్రీరాం సంగీత, అనూరాధ, కోల వెంకటస్వామి, పండు, రాజశేఖర్, ఫరూఖ్ పాల్గొన్నారు.


కారు గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థిస్తున్న మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్

## దుబ్బాకలో గులాబీ జెండా ఎగరాలి


ఎల్లారెడ్డిపేటలో ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు

తొగుట, నవంబర్ 8: అభివృద్ధి, సంక్షేమంలో దేశంలోనే రాష్ర్టాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దిన బీఆర్ఎస్‌కు మళీ కల పట్టం కట్టాలని, దుబ్బాక గడ్డ మీద గులాబీ జెండా ఎగురవేయాలని సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సిరినేని గోవర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీ వేల్పుల స్వామి, కోఆప్షన్ సభ్యుడు ఎండీ కలీమొద్దీన్ అన్నారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని ఎల్లారెడ్డిపేటలో కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ అహింసా మార్గంలో తెలంగాణ సాధించిన చరిత్ర సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రతిపక్ష పార్టీలు అధికారం కోసం హింసాయుత వాతావరణాన్ని ప్రేరేపిస్తున్నాయని ఆరోపించారు. రెండు సార్లు ఎంపీగా విజయం సాధించిన ప్రభాకర్‌రెడ్డి చీమకు కూడా హాని చేయని వ్యక్తి అని, దుబ్బాక నియోజకవర్గాన్ని సిద్దిపేట, గజ్వేల్‌కు దీటుగా అభివృద్ధి చేయడానికి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచాడన్నారు. గ్రామగ్రామాన ప్రభాకర్‌రెడ్డికి ప్రజల నుంచి ఆదరణ లభిస్తున్నదని తెలిపారు. అన్ని వర్గాల ప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుంతుందన్నారు. కర్యకర్తలు ఎంపీ ప్రభాకర్‌రెడ్డికి భారీ మెజార్టీ వచ్చేలా కష్టపడాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోచయ్య, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు వెంకటేశ్, బూత్ అధ్యక్షుడు భాస్కర్, కనకరాజు, ప్రభాకర్‌రెడ్డి, బుర్ర నరసింహులు, ఎల్లగౌడ్ తదతరులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ గులాబీ దండు


శేరుపల్లి బందారం గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

రాయపోల్, నవంబర్ 8: దౌల్తాబాద్ మండలంలో బీఆర్ఎస్ ప్రచారం జోరుగా సాగుతున్నది. మండలంలోని శేరుపల్లి బందారం, దీపాయంపల్లి, నర్సంపేట గ్రామాల్లో బుధవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రణం శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ సంధ్యారవీందర్, జడ్పీటీసీ జ్యోతి, వైస్ ఎంపీపీ అల్లి శేఖర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బండారు దేవేందర్, జిల్లా కోఆప్షన్ సభ్యుడు రహీమొద్దీన్, ఎంపీటీసీలు తిరుపతి, నవీర్‌కుమార్, సర్పంచ్‌లు స్వప్నాజనార్దన్‌రెడ్డి, భాగ్యలత, శ్యామలాకుమార్, సర్పంచ్‌ల ఫోరం మజీ అధ్యక్షుడు సర్వుగారి యాదవరెడ్డి ఉన్నారు.

## ఎన్నికల నిర్వహణకు శిక్షణ

జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్


శిక్షణను పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్


సిద్దిపేట అర్బన్, నవంబర్ 8 : పోలింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకే శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్లచే నాలుగు నియోజకవర్గాలకు చెందిన సెక్టార్ అధికారులకు ఈవీఎం మిషన్లపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి సెక్టార్ అధికారి తమకు ఇచ్చిన పుస్తకాన్ని క్షుణ్ణంగా చదివి అర్థం చేసుకోవాలన్నారు. ఈవీఎం మిషన్లలో బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిటర్, వీవీ ప్యాట్ యూనిట్లు అంటే ఏమిటి.. వాటిని ఎలా వాడాలి.. పోలింగ్ డే రోజు ఎలాంటి సమస్య ఎదురైనా డైరీలో నోట్ చేసుకోని పరిష్కరించుకోవాలన్నారు. ఎలాంటి సమస్య ఎదురైనా ఆర్వోలను సంప్రదించాలన్నారు. ఈవీఎం కమిషనింగ్, బ్యాలట్ పేపర్ పెట్టే విధానం, సీయూ సీల్ చేసే విధానం వంటి విషయాలను క్లుప్తంగా నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు గరిమా అగర్వాల్, శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనింగ్ ప్రధాన అధికారి అయోధ్యరెడ్డి, సిబ్బంది, ఎలక్షన్ సూపరింటెండెంట్ రామేశ్వర్ పాల్గొన్నారు.

### ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

సిద్దిపేట అర్బన్, నవంబర్ 8 : శాసనసభ ఎన్నికల పోలింగ్ విధులను అప్రమత్తంగా నిర్వహించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో శాసనసభ ఎన్నికల పోలింగ్ విధుల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆర్వోలు, ఏఆర్వోలు ఎన్నికల సంఘం సూచించిన ప్రత్యేక విధులను సమన్వయంతో నిర్వహించాలన్నారు. ఈ నెల 18వ తేదీన నిర్వహించే ఈవీఎంల రెండో విడత ర్యాండమైజేషన్‌ను పర్యవేక్షించాలన్నారు. ప్రతి నియోజకవర్గానికి అవసరమైన వాహనాలను రవాణా శాఖ నుంచి సమకూర్చడం జరుగుతుందన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి రిసెప్షన్ సెంటర్ వరకు వాహనాలకు జీపీఎస్ అమర్చడం జరుగుతుందన్నారు. నియోజకవర్గాల వారీగా ప్రత్యేక రంగులతో కూడిన బ్యానర్లను వాహనాలకు ఏర్పాటు చేయాలన్నారు. ఈ నెల 21,22,23 తేదీల్లో ఎన్నికల పోలింగ్ సిబ్బందికి రెండో విడత శిక్షణ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ ఎలక్షన్ అధికారి, జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) శ్రీనివాస్‌రెడ్డి, ఆర్వోలు గరిమా అగర్వాల్, రమేశ్‌బాబు, బెన్ షాలెం, డీఆర్ఓ నాగరాజమ్మ, జిల్లా రవాణా శాఖ అధికారి జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్

రాయపోల్, నవంబర్ 8: మండలంలోని రామారం గ్రామంలో బుధవారం బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో ప్రజలు, కార్యకర్తలు స్వచ్ఛందంగా ప్రచారంలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర శర్మ, రాయపోల్ జడ్పీటీసీ యాదగిరి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు రేకుల నర్సింహారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ పడకంటి శ్రీనివాస్, సర్పంచ్ సరోజనాహన్మంత్, నాయకులు రాజిరెడ్డి, ఇప్ప దయాకర్, మురళి, నవీన్‌గౌడ్, జగపతిరెడ్డి, సందీప్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, తిరుపతి, నర్సింలు, గణేశ్, నాయిని రాజారెడ్డి, రాజు పాల్గొన్నారు.


రామారంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు